## సబ్బండ వర్ణాల

దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు

పేదల ప్రభుత్వంగా పేరొందిన బీఆర్ఎస్ పార్టీ

# సంక్షేమ సర్కార్

- అట్టడుగు వర్గాల అభ్యున్నతికి 'దళితబంధు'
- రైతు సంక్షేమానికి రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలు
- కొండంత అండగా నిలుస్తున్న ఆసరా పింఛన్లు, ఇప్పటివరకు రూ.వెయ్యి కోట్లకుపైనే సాయం
- పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్
- కులవృత్తులకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు గొర్రెలు, చేపల పంపిణీ








### బీఆర్ఎస్ పథకాలతో కుటుంబ పోషణ

నాది యాలాల మండలం కోకట్ గ్రామం. నిరుపేద కుటుంబం మాది. భర్త రాజుగౌడ్ మృతి చెందడంతో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతుబీమా పథకం ద్వారా రూ.5లక్షలు రావడంతో గ్రామంలో దుకాణం పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నా. కూతురు, కొడుకును మంచిగా చదివిస్తున్నా. నాకు, మా అత్తకు కూడా వితంతు పింఛన్ వస్తున్నది. దీంతో మంచిగా బతుకుతున్నాం. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే పేద మహిళలకు రూ.400 గ్యాస్, పింఛన్లు కూడా ఇస్తామని ప్రకటించడం చాలా సంతోషంగా ఉన్నది. ప్రభుత్వం నుంచి పొందిన ఆర్థికసాయంతోనే ఈ ఈరోజు మేము బాగున్నాం. అందుకు సహకరించిన సర్కార్‌కు కృతజ్ఞతలు.

**- ఈడ్గి అఖిల కోకట్, తాండూరు**

### పథకాలు చాలా బాగున్నాయి



మాది వికారాబాద్ మండలం పులుమద్ది గ్రామం. మా తల్లిదండ్రులు బాసుపల్లి యాదవరెడ్డి, నాగరాణి. నాకు తమ్ముడు విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నాడు. మూడు ఎకరాల భూమి, బోరు సాయంతో పంటలు పండిస్తున్నాం. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు చాలా బాగున్నాయి. బీఆర్ఎస్ పార్టీ బీమా తీసుకున్నాం. కొన్ని సంవత్సరాల క్రితం మా నాన్న యాదవరెడ్డి మరణించారు. బీఆర్ఎస్ పార్టీ బీమా నుండి రూ.2లక్షలు, రైతుబీమా పథకం నుంచి రూ.5లక్షలు మా కుటుంబానికి అందాయి. మూడు ఎకరాల భూమి ఉన్నందున రైతు బంధు పథకం కింద పంట పెట్టుబడికి సాయం అందుతున్నది. పొలంలో బోరు ఉండటంతో ఉచిత కరెంట్ అందుతుంది. మా అమ్మకు ఆసరా పింఛన్ రూ.2016 వస్తున్నాయి. ఇంటికి మిషన్ భగీరథ నీరు సైతం అందుతున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు మా కుటుంబానికి అండగా నిలిచాయి. 6 సంక్షేమ పథకాలు మా కుటుంబానికి అందాయి.

**- బాసుపల్లి రాఘవేందర్‌రెడ్డి, పులుమద్ది, వికారాబాద్**

వికారాబాద్, అక్టోబర్ 30, (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ వర్ణాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నది. దేశంలో ఏ రాష్ట్రంలోని విధంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తూ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నది. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పథకాలను అమలు చేస్తూ ప్రజలందరి నుంచి హర్షాతిరేకాలను పొందుతున్నది. బీఆర్ఎస్ సర్కార్ అమల్లోకి తీసుకువచ్చిన సంక్షేమ పథకాలతో జిల్లాలో పేదల కుటుంబాల్లోని చాలా మందికి ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, ఆహారభద్రతలో భాగంగా పరిమితుల్లేకుండా బియ్యం, సరుకుల పంపిణీ, గొర్రెల పెంపకం తదితర పథకాల ఫలాలు పొందుతున్నారు. గతంలో ఒక్క కుటుంబానికి ఒక పథకం ఫలాలు అందితే మరో పథకానికి అనర్హులుగా గుర్తించి, వారిని అర్హుల జాబితా నుండి తొలగించేవారు. సీఎం కేసీఆర్ ఎలాంటి పరిమితి లేకుండా కుటుంబంలో ఎంతమంది ఆయా సంక్షేమ పథకాలకు అర్హులుంటే అందరికీ సంబంధిత సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తున్నారు. ప్రధానంగా గత ప్రభుత్వాల పాలనలో వ్యవసాయానికి గంటో, రెండు గంటలు మాత్రమే వచ్చే కరెంట్ సరఫరాను బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచితంగా 24 గంటలపాటు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైతే తెలంగాణ చీకటవుతుందన్న సమైక్యాంధ్ర నేతల అసత్య ప్రచారాలను తెలంగాణ ప్రభుత్వం పటాపంచలు చేసింది. సమాజంలోని అట్టడుగు వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకుగాను దళితబంధు పథకాన్ని ప్రభుత్వం తీసుకువచ్చి దేశంలో ఎక్కడాలేని విధంగా దళితుల అభ్యున్నతికి భారీగా ఆర్థిక సహాయం అందిస్తున్నది. పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు ఆర్థిక సాయమందించేందుకుగాను కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలుచేస్తూ పేద ప్రజలకు సీఎం కేసీఆర్ సాయం అందిస్తున్నారు. పింఛన్ డబ్బులను రెట్టింపు చేసి ఏ దిక్కు లేని వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేతలు తదితర పింఛన్‌దారులకు ఆసరా కల్పిస్తుండడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వెలువడుతున్నాయి. కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకుగాను గొల్ల, కుర్మలకు గొర్రెలు, మత్స్యకారులకు చేపల పంపిణీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది.

### సంక్షేమ పథకాలతో లబ్ధి పొందా..



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదలను ఆదుకుంటున్నాయి. ప్రతి ఇంటికీ ఏదో ఒకవిధంగా ప్రభుత్వ పథకం అందుతున్నది. నాకు గత ఏడాది దళితబంధు పథకం మంజూరైంది. ట్రాక్టర్ తెచ్చుకుని పొలాన్ని దున్నుకోవడంతో పాటు కిరాయికి ఇచ్చి డబ్బులు సంపాదిస్తున్నా. రోజూ ఏడు నుంచి ఎనిమిది గంటలు ట్రాక్టర్ కిరాయికి పంపితే రూ.5వేల వరకు మిగులుతాయి. ట్రాక్టర్ లేనప్పుడు పొలం దున్నడానికి ట్రాక్టర్ కిరాయికి తెచ్చుకునేవాడిని ఇప్పుడు కిరాయి తేవడం తప్పింది. ట్రాక్టర్ రావడం వల్ల వ్యవసాయం కూడా మంచిగా చేసుకుంటున్నా. నాకు కొద్దిగా పొలం ఉంది. రైతుబంధు ద్వారా పెట్టుబడి సహాయం అందుతుంది. సీఎం కేసీఆర్‌కు ఎల్లవేళలా రుణపడి ఉంటా.

**-బ్యాగరి బాలప్ప, బొంరాస్‌పేట**

## తనిఖీలు పక్కాగా చేయండి

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 30: ఎన్నికల నేపథ్యంలో పక్కాగా వాహన తనిఖీలు చేపట్టాలని రాచకొండ అడిషనల్ సీపీ, ఐపీఎస్ తరుణ్‌జోషి ఆదేశించారు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని విజయవాడ జాతీయ రహదారిపై పెద్దఅంబర్‌పేట ఓఆర్ఆర్ సమీపంలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టును సోమవారం ఆయన సందర్శించారు. పలు వాహనాలను తనిఖీ చేశారు. విధి నిర్వహణలో ఎక్కడా నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ భీంరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ మన్మోహన్, ఎస్సైలు పాల్గొన్నారు.



**ధారూరు :** జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశానుసారం ధారూరు సీఐ కె.రామకృష్ణ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ధారూరు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కేరెల్లి, ధారూరులో కేంద్ర బలగాలతో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేంద్ర బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE

★ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-Raj

## పోలీసుల పనితీరుపై అవగాహన అవసరం

పెద్దేముల్, అక్టోబర్ 30 : పోలీసు వ్యవస్థ, పోలీసుస్టేషన్ పనితీరు, వివిధ రకాల ఆయుధాలు, వాహనాలపై విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని పెద్దేముల్ ఎస్సై ఎం.కాశీనాథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పోలీసు వ్యవస్థపై అవగాహన కల్పించడానికి ''ఓపెన్ హౌజ్'' కార్యక్రమాన్ని నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నర్సింహయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటలక్ష్మి, నఫీజ్ సుల్తానా, రాధ, సంగీత, పోలీసు సిబ్బంది శేఖర్ పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు చేసేందుకే..

వికారాబాద్, అక్టోబర్ 30 : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎంతో మంది లబ్ధిపొందుతున్నారని వికారాబాద్ జిల్లా పబ్లిక్ వాయిస్ ఫోరమ్ అధ్యక్షుడు అశోక్ తెలిపారు. సోమవారం వికారాబాద్ పట్టణంలో పబ్లిక్ వాయిస్ ఫోరమ్ సభ్యులతో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పని చేసే నాయకులు మాత్రమే పార్టీలో ఉన్నారని, పదవులు, అధికారం చేపట్టాలని ఉద్దేశంతో ఉన్న వారు మాత్రమే కాంగ్రెస్‌లోకి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. 60ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పాలకులు రాష్ట్రానికి, వికారాబాద్ ప్రాంతానికి ఒరగబెట్టిందేమీలేదన్నారు. అభివృద్ధికి నోచుకోని వికారాబాద్ బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ అభివృద్ధిని ఓర్వలేక, పదవులు దక్కకపోవడంతోనే నిజస్వరూపాలు బయటపడుతున్నాయన్నారు. ప్రజలకు మేలు చేసే పార్టీకి చెడు చేసే వారి భరతం పట్టేందుకు పబ్లిక్ వాయిస్ ఫోరమ్ సిద్ధంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే ఆనంద్‌కు అండగా ఉండి పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. వికారాబాద్ ప్రాంతానికి రూ.235కోట్లతో మెడికల్ కళాశాల, రూ.96కోట్లతో రైల్వే బ్రిడ్జి, మున్సిపల్‌కు రూ.60కోట్లు, ఆయుష్ దవాఖాన, గిరిజన భవనం వంటి అభివృద్ధి పనులు జరుగడం వికారాబాద్ అదృష్టం చేసుకుందన్నారు. పదవుల కోసం, డబ్బుల కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరడం లేదని, కేవలం ప్రజలకు మేలు జరగాలనే మంచి ఆలోచనతో ముందుకు సాగుతున్నామని వివరించారు. సమావేశంలో పవన్‌కుమార్, యాదగిరి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పబ్లిక్ వాయిస్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు అశోక్